

## 2,12,172 మంది రైతు ఖాతాల్లో రూ. 160.72 కోట్లు జమ : కలెక్టర్

2




బుధవారం I 18 I జూన్ I 2025 పేజీలు 5





నిజాంసాగర్ జూన్ 17 ప్రజా జ్యోతి నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిని బుధవారం ఉదయం తాగునీటి అవసర నిమిత్తం అల్లిసాగర్ కు నీటి విడుదల చేయనున్నట్లు నీటిపారుదల శాఖ అధికారి శివప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్, బోధన్ పట్టణ పరిసరాల ప్రాంత ప్రజలకు అత్యవసర తాగునీటి అవసర నిమిత్తం ప్రధాన కాలువ ద్వారా 1,200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## సమస్యలపై సమరం

ఒకవైపు యువతరం కూడా వాట్సాప్ వేదికగా తమ కాలనీలో ఉన్న సమస్యలను అధికారులకు అలాగే మాజీ ప్రజాప్రతినిధులకు చేరేలా ఫోటోలను షేర్ చేస్తూ ప్రశ్నించడం మొదలు పెట్టారు. ప్రజాప్రతినిధులు కూడా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు.

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (బిక్కనూర్)

3





## అంగన్వాడీల్లో అక్షరాభ్యాసాలు

ఏర్గట్ల:జూన్ 17:(ప్రజాజ్యోతి): అమ్మ మాట అంగన్వాడీ బాట' కార్యక్రమంలో భాగంగా మండలంలోని నాగేంద్రనగర్, గుమ్మిర్యాల్ అంగన్వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సరస్వతి ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. చిన్నారులకు అందజేస్తున్న పోషకాహారం, పూర్వ ప్రాథమిక విద్య, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు గురించి తల్లిదండ్రులకు వివరించారు. చిన్నారులను కేంద్రాలకు పంపాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సంతోష, అరుణ, ఆశాలు, తల్లులు పాల్గొన్నారు.



## వృద్ధ ఫిర్యాదురాలి గోడు విన్న సీపీ

నిజామాబాద్ క్రైం, ప్రజాజ్యోతి, జూన్ 17 : పోలీస్ కమిషనర్ క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఓ వృద్ధురాలును చూసిన సీపీ సాయి చైతన్య ఆగి ఆమె గోడును ఆలకించారు. సాయంత్రం సమయంలో అప్పుడే అటువైపు నుంచి క్యాంపు కార్యాలయానికి వస్తున్న నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య అట్టి వృద్ధిరాలిని చూసి తన కారులో నుంచి దిగి ఆ వృద్ధ ఫిర్యాదుదారురాలు వద్దకు వెళ్లి ఫిర్యాదును తీసుకొని ఆమె సమస్యను క్షుణ్ణంగా విన్నారు.ఆ వృద్ధురాలు పేరు యాదమ్మ, ఆర్మూర్ ప్రాంతానికి చెందిన వృద్ధురాలిగా తెలిపినది. ఆమెపై పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని తమ సమీప బంధువులు దాడి చేశారని తెలియజేసింది. ఈ వృద్ధురాలి సమస్యని త్వరితగతిన పరిష్కరించాలని ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ కు ఫోన్ లో ఆదేశాలు జారీ చేసారు. దింతో వృద్ధురాలు సీపీ కి కృతజ్ఞతలు తెలిపారు.

## భూసమస్యలు పరిష్కరించుకోవాలి

### -తహశీల్దార్ శ్రీనివాస్ రావు

నాగిరెడ్డిపేట్,జూన్17(ప్రజాజ్యోతి):రెవెన్యూ సదస్సులు ద్వారా దరఖాస్తు చేసుకొని రైతులు భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తహశీల్దార్ శ్రీనివాస్ రావు అన్నారు.మంగళవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతుల నుండి భూ సమస్యలపై అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మంగళవారం వరకు 2వేల 226 దరఖాస్తులు వచ్చాయని వీటిలో అసైన్మెంట్ పట్టాలు,మిస్సింగ్ సర్వే నెంబర్,ప్రభుత్వ భూమి పట్టాల కొరకు అత్యధికంగా దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చునన్నారు.భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి చట్టంను తీసుకువచ్చిందని ఈ భూభారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోని రైతులకు ఏదైనా భూ సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేకోవాలన్నారు .అలాగే భూభారతి రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రెవిన్యూ రికార్డ్ లను సరిచూసుకుని రెవిన్యూ భూభారతి చట్టం మార్గదర్శకాల ప్రకారం పరిష్కరిస్తామని,అన్ని దరఖాస్తులను ఆన్లైన్ లో పొందుపరుస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సాయిలు,గ్రామా కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్ కుమార్,నాయకులు జగన్ రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# 13 మంది విడిసి సభ్యులకు 5 సంవత్సరాలు జైలు

### ఫలితాలు ఇస్తున్న పోలీసుల కష్టం : పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

నిజామాబాద్ క్రైం, ప్రజాజ్యోతి, జూన్ 17 :నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య బాధ్యతలు తీసుకున్న తర్వాత గ్రామ అభివృద్ధి కమిటీలపై మీద కఠినంగా వ్యవహరిస్తామని ముందే హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ ప్రణాళికలలో భాగముగా విడిసి వారు చేసిన అన్యాయాల మీద పాత కేసులను ఐడెంటిఫై చేసిన తదుపరి జ్యూడిషియల్ ఎంక్వయిరీ అనంతరం స్పెషల్ కోర్టుల ద్వారా ఫాస్ట్ ట్రాక్ కేసుల ద్వారా, త్వరితగతిన ట్రాయాలు నిర్వహించారు. జక్రాన్ పల్లి పోలీస్ స్టేషన్ సంబంధించిన కేసులో 13 మంది వీడీసీ సభ్యుల మీద 5 సంవత్సరాల జైలు శిక్ష వేశారు.ఏ గ్రామానికి సంబంధించినటువంటి గ్రామ అభివృద్ధి కమిటీలు (విడిసి) కులము పేరుతో గాని లేదా మతము పేరుతో గాని చట్టాన్ని ఎవరి చేతిలో తీసుకోవాలని ప్రయత్నించిన, ఎవరినైనా ఇబ్బందులకు గురిచేయాలని ప్రయత్నించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సమస్యలపై సమరం



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (బిక్కనూర్) జూన్ 17.బిక్కనూరు మండల కేంద్రంలో పొలిటికల్ ఫీట్ బాగా పెరిగిపోయిందనే చెప్పుకోవాలి. కొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి అనే సమాచారం అందడంతో మండల కేంద్రంలో పొలిటికల్ హీట్ బాగా పెరిగిపోయింది. ప్రజా సమస్యల పట్ల ప్రజా ప్రతినిధులు పోరాడుతూ ప్రజలకు బాసటగా నిలుస్తున్నారు. ప్రజా సమస్యల మీద గల మెత్తుతూ అధికారుల వద్దకి సమస్యలను పరిష్కరించాలంటూ వినతులు సమర్పిస్తున్నారు. ఒకవైపు ప్రజా సమస్యలు తీరుస్తూనే ఇంకోవైపు తమ న్యాయకత్వాన్ని బలపరచాలనే సందేశాన్ని ప్రజల్లోకి గట్టిగా పంపిస్తున్నారు. ఒకవైపు యువతరం కూడా వాట్సాప్ వేదికగా తమ కాలనీలో ఉన్న సమస్యలను అధికారులకు అలాగే మాజీ ప్రజాప్రతినిధులకు చేరేలా ఫోటోలను షేర్ చేస్తూ ప్రశ్నించడం మొదలు పెట్టారు. మండల కేంద్రంలో ప్రస్తుత పరిస్థితుల్లో నువ్వా నేనా అన్నట్టుగా ప్రజాప్రతినిధులు యువత పోరాడుతూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు.

# యోగా జీవితంలో భాగం కావాలి




కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 17.కామారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య కార్యాలయం ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రకృతి వైద్యాధికారి డాక్టర్ దేవయ్య యోగ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, నిద్రకు ఉపయుక్తమైన చిట్కాలు, కోపం తగ్గించే ప్రాణాయామాలు మరియు పని ఒత్తిడిని తగ్గించే యోగాసనాలపై విశదంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ ప్రోగ్రాం మేనేజర్ ఆకుల శ్రీకాంత్, డి ఈ ఎం ఓ వేణుగోపాల్, హెచ్ ఈ ఓ చలపతి, ఎన్ హెచ్ ఎం జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ పద్మజ, యోగ శిక్షకులు లింగమూర్తి,సూపరింటెండెంట్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలనీ, ఇది శారీరక-మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తుందనీ పేర్కొన్నారు.

# కామారెడ్డి పోలీస్ శాఖ కొత్త లోగో ఆవిష్కరణ




### — మార్పుకు నాంది పలికిన జిల్లా ఎస్పీ

### - పారదర్శకతతో ముందుకు సాగుతున్న కామారెడ్డి పోలీసింగ్

### — ప్రజల భద్రతే ధ్యేయం జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 17.కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖలో నూతన అధ్యాయానికి నాంది పలుకుతూ, జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మంగళవారం కొత్త లోగోను ఆవిష్కరించారు. ఫియర్లెస్ హోలిడేస్, విజిలెన్స్ విజిలెంట్ ఫరెవర్ అనే నినాదంతో రూపొందిన ఈ లోగో, పోలీసింగ్‌లో ధైర్యం, అప్రమత్తత, పారదర్శకతను ప్రతిబింబించడమే కాకుండా, పోలీసింగ్‌లో వస్తున్న మార్పుకు ప్రబలమైన ప్రతీకగా నిలుస్తోందన్నారు. ఇందులో ప్రతిఫలించే నినాదం జిల్లా పోలీసుల నిబద్ధతను, కమిట్‌మెంట్‌ను స్పష్టంగా వ్యక్తపరుస్తోంది. ఈ లోగోను జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్లు, అధికారిక పత్రాలు, సోషల్ మీడియా వేదికలలో అమలులోకి తీసుకురాబోతున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ లోగో కేవలం గుర్తింపు మాత్రమే కాదు, కామారెడ్డి పోలీస్ శాఖ నిబద్ధత, ప్రజల పట్ల బాధ్యతా భావం, న్యాయబద్ధమైన విధానాలను ప్రతిబింబిస్తుందన్నారు. పోలీసింగ్‌ను ప్రజలకు మరింత సమీపంగా, పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు మేము నిరంతరం కృషి చేస్తున్నాం అని పేర్కొన్నారు. పారదర్శకతే మా బలం – ధైర్యమే మా ఆయుధం అనే లక్ష్యంతో పోలీసులు వ్యవహరించాల్సిన దిశగా మార్గదర్శకాలు రూపొందించామని తెలిపారు. ప్రజల భద్రత కోసం ప్రతి అధికారి శ్రద్ధగా, సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ప్రజల మద్దతుతో మరింత శక్తివంతమైన పోలీసింగ్‌ను అందించేందుకు సిద్దంగా ఉందన్నారు.

## అన్నదాతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ



నాగిరెడ్డిపేట్, జూన్1 7 ( ప్రజా జ్యోతి):తెలంగాణ ప్రభుత్వం అన్నదాతలకు రైతు భరోసా పధకం క్రింద పంట పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో సకాలంలో జమ చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు నేస్తం కార్యక్రమంలో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సోమవారం నుంచే రైతు భరోసా పధకం క్రింద డబ్బులు జమ అవుతాయని ప్రకటించి రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నదాతలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వుంటుందని స్పష్టం చేసారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో అర్హులైన రైతులందరికీ ఎకరాలతో సంబంధం లేకుండా వారి ఖాతాల్లో ఎకరాకు రూ 6,000 చొప్పున జమ చేసేందుకు నిధులు కేటాయించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తూ యావత్ రైతాంగానికి తీపి కబురు అందించారన్నారు ప్రజా పాలనలో వ్యవసాయ రంగాన్ని సుస్థిరం చేయాలని రైతులకు ఆర్థికంగా చేయూత అందించి వారిని అప్పుల ఊబి నుంచి బయటకు తీసుకురావాలన్నదే ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తూ రైతులకు రైతు భరోసా పంట పెట్టుబడి సాయం వానాకాలం పంట సాగు ప్రారంభానికి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ప్రజా ప్రభుత్వ పాలనకు నిదర్శనమన్నారు.సకాలంలో పంట పెట్టుబడి సాయం అన్నదాతకు అందించడం ద్వారా విత్తనాలు,ఎరువులు వ్యవసాయపు అవసరాలను తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రైతుల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. మండల రైతులు పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి,మంత్రి వర్గానికి, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## నేడు స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు సెలక్షన్లు

**మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్**



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిధి జూన్ 17 తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో నాలుగో తరగతిలో ప్రవేశాలకు నేడు తేదీ 18. 6. 2025 బుధవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద కొడపగల్ లో ఎంపికలు నిర్వహిస్తున్న మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రవేశానికి పుట్టిన తేదీ 1.9. 2016 నుండి 31. 8 .2017 మధ్యలో జన్మించిన విద్యార్థులు ఒరిజినల్ ఆధార్ కార్డు, బోనఫైడ్ సర్టిఫికెట్, మూడవ తరగతి ప్రోగ్రెస్ కార్డు ,కులం సర్టిఫికేట్, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో తేదీ 18. 6. 2025 బుధవారం రోజున ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు హాజరు కాగలరని కోరారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## 19 న ఒలింపిక్ డే రన్ విజయవంతం చేయండి

*** ఒలింపిక్ రన్ కన్వీనర్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి**



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 17.కామారెడ్డి జిల్లా ఒలంపిక్ డే రన్ 2025 కమిటీ ఆధ్వర్యంలో ఒలంపిక్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈ నెల 19 న, 39వ ఒలంపిక్ డే రన్ సందర్భంగా ఒలంపిక్ రన్ నిర్వహించబడుతుందని ఒలంపిక్ రన్ కన్వీనర్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 8.30 గంటలకి జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ కామారెడ్డి స్కూల్ నుండి ప్రారంభమై ఇందిరాగాంధీ స్టేడియం కామారెడ్డి వద్ద ముగుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు కమిటీ సభ్యులు, వ్యాయామ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు విద్యార్థినీలు, యువకులు క్రీడాకారులు, క్రీడాభిమానులు, క్రీడా పోషకులు, వాకర్స్ అసోసియేషన్ మరియు తదితర సంఘాలు అందరూ పాల్గొని ఈ ఒలింపిక్ డే రన్ విజయవంతం చేయాలని ఒలంపిక్ రన్ కన్వీనర్ నల్లవెల్లి కరుణాకర్రెడ్డి విజ్ఞప్తి చేశారు.



# పంటను కొనండి

### వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ ఓ రైతు ఆవేదన

నిజాంసాగర్ జూన్ 17 ప్రజా జ్యోతిఆరుగాలంలో ఎంతో కష్టపడి, చెమటోడ్చి పండించిన పంటను ఎవరికి, ఎప్పుడు, ఎలా విక్రయించాలో తెలియక తీవ్ర ఓ రైతు అవస్థలు పడుతున్నాడు. కామారెడ్డి జిల్లా మహ్మద్ నగర్ మండలంలోని కోమలంచ గ్రామానికి చెందిన పట్లోళ్ల జనార్ధన్ అనే రైతు 15 ఎకరాల్లో సన్నరకం వరి పంట సాగు చేశారు. పంట కోతలో కొంత జాప్యం చోటుచేసుకుంది. అంతలోనే గ్రామంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని మూసివేశారు. దీంతో పండించిన వరి ధాన్యం సుమారు 150 నుండి 160 క్వింటాళ్ల వరకు ఉంటాయని, ఆ ధాన్యం ఎలా విక్రయించాలో తెలియక నష్టపోతున్నానని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

రామారెడ్డి జూన్ 17 (ప్రజాజ్యోతి) రామారెడ్డి మండలం ఇసనాపల్లి-రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా సింధూర పూజలను ఘనంగా నిర్వహించారు. తదుపరి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు భక్తులు పాల్గొన్నారు.





## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి**

రామారెడ్డి జూన్ 17 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని పలు గ్రామాలకు చెందినఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనార్టీ లబ్ధిదారులకు ప్రభుత్వ సలహాదారు, మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు రిలీఫ్ ఫండ్ 60 వేల చెక్కును గంగవత్ లక్ష్మి స్కూల్ తాండ గ్రామం ని మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి రామారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి నాయక్ మాజీ ఎంపీటీసీ చందర్ నాయక్ గ్రామ అధ్యక్షులు రవీందర్ నాయక్ గ్రామ సీనియర్ నాయకులు సలావత్ శ్రీరామ్ నాయక్ యూత్ కాంగ్రెస్ నాయకులు సలావత్ తిరుపతి నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి శంకర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## 277 దరఖాస్తులు స్వీకరణ

రామారెడ్డి జూన్ 17 (ప్రజాజ్యోతి)రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామానికి చెందిన రైతుల భూముల ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతుల ద్వారా 277 దరఖాస్తులు స్వీకరించినట్లు తాసిల్దార్ ఉమలత, ఆర్ ఐ రవికాంత్, ఈ సదస్సులో రెవెన్యూ సిబ్బంది. రైతులు తదితరులు పాల్గొన్నారు

# బస్సు సౌకర్యం కల్పించండి



రామారెడ్డి జూన్ 17 (ప్రజా జ్యోతి)రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు సదాశివ నగర్ మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్ వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ కరుణ శ్రీ ఉమ్మడి సదాశివ నగర్ మండలమాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు గొల్లపల్లి గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డి మల్లేష్ ఉపాధ్యక్షుడు, నరేష్, రాజేశ్వర్,కలిసివినతి పత్రం అందజేశారు. ఆరో తరగతి చదివే విద్యార్థులు చిన్న పిల్లల యినందున వర్షాకాలంలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని మానవత దృకృథంతో గొల్లపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే పలు గ్రామాల గుండా మోడల్ స్కూల్ కు బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థుల బాధలు తీర్చారని తమ గ్రామానికి చెందిన విద్యార్థులకు కూవిడా ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. అందుకు స్పందించిన డిఎం తమ అధికారులతో సర్వే చేయించి సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు.

# శబరిమల అయ్యప్పను దర్శించుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

**నాగిరెడ్డిపేట్,జూన్17(ప్రజాజ్యోతి): శబరిమల అయ్యప్ప స్వామిని మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు,తన తనయుడు కార్తీక్ రావు తో కలిసి,దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలు, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.**





# సాముహిక అక్షరాభ్యాసం



**సీడిపిఓ సౌభాగ్య**

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 17పిట్లం మండలంలోని వివిధ అంగన్వాడీ కేంద్రాలలో సాముహిక అక్షర అభ్యాసం నిర్వహించిచారు.పిట్లం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో గల ఏడవ అంగన్వాడీ కేంద్రంలో, చిన్న కొడపగల్ అంగన్వాడీ కేంద్రములో సాముహిక అక్షర అభ్యాసంలో సిడీపీఓ పాల్గొని తల్లితండ్రులను ఆవగాహన కల్పించారు. అల్లాపూర్ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ సావిత్రి సాముహిక అక్షర అభ్యాసం నిర్వచించారు.అనంతరం సిడీపీఓ సౌభాగ్య మాట్లాడుతూ.... అమ్మ మాట... అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా సాముహిక అక్షర అభ్యాసం నిర్వహించమని తెలిపారు. పూర్వ ప్రాథమిక విద్య అవశ్యకత, పిల్లల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.ప్రైవేటు స్కూల్ కు ధీటుగా అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించం జరుగుతుందని,పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో నమోదు చేయాలని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది.అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వేజర్లు పద్మావతి, సుమలత,అంగన్వాడీ టీచర్లు ప్రవీణ, రాధిక, సావిత్రి విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గోన్నారు.